# సూర్య

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 03 మార్చి 2024 | పేజీలు 10




### చిత్తూరు ఎంఎల్ఏ జంగాలపల్లిరాకతో

## జనసేనలో జోష్

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**

అధికార పార్టీకి చెందిన చిత్తూరు శాసన సభ్యుడు జంగాలపల్లి శ్రీనివాసులు జన సేన పార్టీలో చేరనున్నారు. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు ఇందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆయన జనసేన నాయకులతో టచ్ లో ఉన్నారు. జనసేన నాయకులకు కూడా జంగాలపల్లి చేరికను ఆమోదించినట్లు తెలుస్తుంది. ముహూర్తం ఖరారు కాకున్నా, తొందర్లోనే జంగాలపల్లి శ్రీనివాసులు జనసేనాని పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరాను న్నారని తెలుస్తోంది. అవమానాలు సహిస్తూ అధికార పార్టీలో ఉండటం కన్నా పార్టీ మారడమే మేలని సన్నిహితులు జంగాలపల్లికి చెప్పినట్లు సమాచారం. అన్ని విషయాలను ఆలోచించుకున్న జంగాలపల్లి శ్రీనివాసులు కూడా ఎందుకు సై అన్నట్లు సమాచారం. జంగాలపల్లి శ్రీనివాసులు తెలుగు తెలుగుదేశం పార్టీతో రాజకీయ అరంగ్రేటం చేశారు. ఆయన యాదమరి జడ్పిటిసి మెంబర్ గా, జిల్లా పరిషత్ విప్ గా పనిచేశారు. తెదేపా జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. ఒకసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం వైసీపీలో చేరి జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు.

3లో..

## తిరుచానూరులో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

**పులివర్తి నాని**

మిగతా 2లో

### ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ**



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**

మూడవ విడత రీ సర్వే, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం అమలు, త్రాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకుంటున్న చర్యలు తదితర సంబ ంధిత అంశాలపై ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి అని, ఆరోగ్యశ్రీ కా ర్డులు శత శాతం పంపిణీ జరగాలని, జిల్లాలో పల్స్ పో లియో చుక్కలు వేసే కార్యక్రమం విజయవంతం చేయా లని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ సంబంధిత అధికా రులను ఆదేశించా రు.శనివారం ఉదయం సిఎస్ క్యాంపు కార్యాలయం విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో ఫేజ్ -3 రీ సర్వే, ఇనామ్ మరియు ఫ్రీహోల్డ్ఆఫ్ అసైన్డ్ భూములు, పేదలందరికీ ఇళ్ళు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్, పంచాయితీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖపె

మిగతా 4లో

### సింహ వాహనంపై కొలువైన

## కల్యాణ వెంకన్న...

**ముత్యపు పందిరి వాహనం భక్తులను కనువిందు చేసిన కళ్యాణ శ్రీనివాసుడు**

**చంద్రగిరి, మేజర్ న్యూస్**

శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పెరుగుతున్నా యి. స్వామివారు తెల్లవారి ఒక వాహనం పై, సాయంత్రం మరో వాహనం పై కొలువై భక్తులను కనువిందు చేస్తున్నారు. అందులో భాగంగామూడో రోజైన శనివారం ఉదయం అనంతతేజోమూర్తి అయిన శ్రీనివాసుడు యోగనరసింహుడి అలంకారంలో సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.

4లో..





## చంద్రగిరిలో దారుణం...

గంజాయి మత్తులో...

యువతపై దాడి చేసిన యువకుడు...

ప్రేమకు నిరాకరించిన యువతిపై

కత్తితో దాడి చేసిన యువకుడు

పోలీస్ కేసు నమోదుప చేసిన

పోలీసులు

**చంద్రగిరి మేజర్ న్యూస్**

తిరుపతి జిల్లా చంద్రగిరి లో దారుణం చోటుచేసుకుంది. ప్రేమించలేదని ఓ యువతపై కత్తితో దాడి చేసిన ఘటన చంద్రగిరిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి కొత్తపేటకు చెందిన ఓ బాలికను అదే కొత్తపేటకు చెందిన మహేష్ యువకుడు ప్రేమించాలని వెంటపడ్డాడు. ఆమె ప్రేమకు నిరాకరించడంతో కత్తితో దాడి చేశారు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రి పాలయింది. ప్రస్తుతం తిరుపతిలో ఆ యువతి చికిత్స పొందుతుంది. ఆ యువకుడు గంజాయి మత్తులో యువతపై దాడి చేసినట్లుగా తెలుస్తుంది. గతంలో కూడా గంజాయి కేసులో ముద్దాయిగా ఉన్నాడు. ముద్దాయిగా ఉన్న మహేష్ పై చందగిరి పోలీసులు ఐపిసి 307 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. కత్తితో దాడి చేసిన యువకుడ్ని పోలీసులు అదుపులకు తీసుకొని విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం ఆ యుక్తి తిరుపతిలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది.

## తిరుమలలో డయల్ ఈవో కార్యక్రమం



**భక్తులవద్ద నుంచో సలహాలు సూచనలు తీసుకున్న ఈవో ధర్మరెడ్డి**

**తిరుమల, మేజర్న్యూస్**

తిరుమలలో డయల్ యువర్ ఈవో కార్యక్ర మాన్ని శనివారం ఉదయం స్థానిక అన్నమ య్య భవన్లో నిర్వహించారు.

మిగతా 4లో

## మహిళలకు ఆర్థిక భరోసా కల్పించింది టీడీపీనే

**మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**

మిగతా 3లో

## ఎంఎస్ఎం ఈసర్వే ప్రగడ్బందీగా నిర్వహించండి

**చిత్తూరు కలెక్టర్ ఎస్.షన్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్**

ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం విజయవాడ సిఎస్ కార్యాలయం నుండి రెవెన్యూ, రీసర్వే 3వ దశ ఇనామ్ అసైన్డ్ భూములు, ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్, హౌసింగ్, పిఆర్అండ్ఆర్డి, ఎన్ఆర్ఇజిఎస్, కరవు మండలాల్లో వేజ్ జనరేషన్, కరవు మండలాలలో తాగునీటి ఎద్దడి, పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈ క్లస్టర్లకు భూమి కేటాయింపు, ఆరోగ్యం, వైద్యం కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో, ఇమ్యూనైజేషన్, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్రెడ్డి వీడియో కాన్ఫరెన్స్కు చిత్తూరు జిల్లా నుండి కలెక్టర్ ఎస్.షన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు హాజరయ్యారు.

మిగతా 6లో

## గడప గడపలో సంక్షేమ తోరణాలు

- జగనన్న పాలనలో ప్రతి ఇంటికి లబ్ధి
- మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని వెల్లడి
- గంగుడుపల్లిలో చెవిరెడ్డి కుటుంబానికే మా మద్దతు



**చంద్రగిరి, మేజర్న్యూస్**

"జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ తోరణాలు కనిపిస్తున్నాయి ... గత ఐదేళ్ళలో ఏ ప్రభుత్వం అందించని పథకాల ద్వారా జగనన్న తమ కుటుంబాలను ఆదుకున్నారు.... ప్రతి ఇంటికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లు ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారు. అలాంటి మా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మేమే ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చంద్రగిరి మండలం గంగుడుపల్లి ప్రజలు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కి హామీ ఇచ్చారు

3లో..

## ప్రత్యేక అలంకరణలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని చవట గుంటలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారిని శనివారం ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అభిషేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ ధర్మకర్త ఎం సుబ్రహ్మణ్యం రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు

# గడప గడపలో సంక్షేమ తోరణాలు



." చంద్రగిరి మండలం గంగుడుపల్లి పంచాయితీ గంగుడుపల్లి, దళితవాడ, ఎర్రగుంట, శ్రీహరినగర్, మండపంపల్లి గ్రామాలలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ప్రతి ఇంటికి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కరోనా సమయంలో చెవిరెడ్డి కుటుంబ సభ్యులు మమల్ని ఎంతగానో ఆదుకున్నారని, జగనన్న సంక్షేమ పథకాలతో మేము లక్షాధికారులైనందున మా మద్దతు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికే అంటూ గంగుడుపల్లి మహిళలు స్పష్టం చేశారు. గ్రామంలోకి వచ్చిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్థులు పూలవర్షం కురిపించారు. తండ్రికి తగ్గ తనయుడుగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జనం ముందుకు వచ్చారని, ఆయనను గెలిపించుకుంటే తమకే మంచి జరుగుతుందన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా... కష్టమొచ్చినా... పడగొచ్చిన... ఎలాంటి ఆపద వచ్చినా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు చెవిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్న హర్షిత్ రెడ్డి మాటలకు గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. కరోన సమయంలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు కూరగాయలు, సి విటమిన్ టాబ్లెట్లు, నిత్యవసర వస్తువులు, ఆనందయ్య మందు, మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదుకున్నారని, తమ కుటుంబ సభ్యుల కంటే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలను ఎక్కువగా చూసుకుంటున్నారని గుర్తు చేసుకున్నారు.

**7 కోట్లతో గంగుడుపల్లి పంచాయతీ అభివృద్ధి...** గంగుడుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏడు కోట్ల రూపాయలతో గత నాలుగున్నర సంవత్సరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. సిసి రోడ్లు, సచివాలయ భవనం, రైతు భరోసా భవనం, హెల్త్ క్లినిక్ భవనాలను ఏర్పాటు చేశామన్నారు. చంద్రగిరి మండలంలో ఎక్కువగా నిధులు కేటాయించిన గంగుడుపల్లి పంచాయతీ ప్రతి వీధి, మట్టి రోడ్లను సైతం సీసీ రోడ్లుగా అభివృద్ధిని చేస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని, ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, సర్పంచ్ ధర్మారెడ్డి, పంచాయతీ పార్టీ కన్వీనర్ అచ్చుత రెడ్డి, నాయకులు క్రాంతికుమార్ రెడ్డి, విజయకుమార్ రెడ్డి, రూపసుందర్ రెడ్డి, కె.ఆర్. గంగిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో అవగాహన ర్యాలీ



తిరుమల మేజర్ న్యూస్

తిరుమలలో శనివారం పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఎస్వీ హైస్కూల్ నుండి బాలాజీ నగర్ వరకు నిర్వహించారు. తిరుమలలో ఐదేళ్ల లోపు పిల్లలకు మార్చి 3వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో పల్స్ పోలియో చుక్కలు వేస్తారు. దీనిపై అవగాహన కల్పించేందుకు అశ్విని ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమ కుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డిఈవో భాస్కర్ రెడ్డి, హెడ్ నర్సు సావిత్రమ్మ, ఇతర ఆసుపత్రి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## పంచనామ నిర్వహించిన తిరుమల హథీరాంజీ మఠం

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో ఈ పంచనామ వెండి వస్తువులు, బంగారు నాణెం లభించాయని హథీరాంజీ మఠం ఏవో రమేష్ నాయుడు తెలిపారు. మీడియా సమావేశంలో ఏవో రమేష్ నాయిడు మాట్లాడుతూ గత మహంతు అర్జున్ దాస్ అక్రమాలకు పాల్పడ్డారన్నారు. చట్టవ్యతిరేకంగా ఎన్ఓసీలు చేసారని తెలిపారు. మఠం భూములు అమ్మడానికి మహంత్‌కి అధికారం లేదన్నారు. ఇవే కాకుండా వారి కుటుంబ సభ్యులు, బంధువులకు కమిషనర్ అనుమతి లేకుండా చేసారన్నారు. ఉన్న అభియోగాలకు సమాదానం కూడా ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతున్నారని స్పష్టం చేశారు. ప్రస్తుతం కోర్ట్ పరిధిలో ఉందిని మఠం ఉద్యోగులపై కూడా దౌర్జన్యం అర్జున్ దాస్ చేసారన్నారు. తిరుపతిలో మఠం భూములు కొనుగోలు చేసి మోసపోకండి, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హథీరాంజీ మఠానికి నూతన మహంతు నియామకమన్నారు. ఓం ప్రకాశ్ దాస్ తాత్కాలిక మహంతుగా నేడు నియమించిన ఏపీ ధార్మిక పరిషత నియమించిందని మహంతు అక్రమాలకు పాల్పడటంతో తొలగించమన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన ర్యాలీ - జూలియన్ రాజు




**రేణిగుంట మేజర్ న్యూస్:** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని శనివారం రేణిగుంట మండలం వెద్దలచెరువు ఎస్టీ కాలనీలో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరి రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ పోలియో రహిత దేశంగా భారతదేశాన్ని నిలిపేందుకు పోలియో చుక్కలు వేయించటమే మార్గమని అన్నారు. తల్లిదండ్రులు అశ్రద్ధ చేయకుండా పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలు లోపు పిల్లల వరకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. గిరిరెడ్డి మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మన గ్రామంలో అందరూ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రవర్ధిని, చంద్ర శేఖర్, ఏఎన్ఎం సంధ్య, అశా వర్కర్ లు ముని కుమారి, హంస, అరుణ, ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, జయప్రకాష్ పాల్గొన్నారు.

# తిరుచానూరులో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం: పులివర్తి నాని



**తిరుచానూరు (మేజర్‌న్యూస్):** తిరుచానూరులో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని చంద్రగిరి టి.డి.పి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తినాని ఆగ్రహించారు. తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు పంచాయితీలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమం నిర్వహించారు. జనసేన టీ.డీ.పీ నాయకులు ఆయనకు ఘనంగా గజమాలతో సత్కరించగా, మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి మినీ మేనిఫెస్టో ప్రజలందరికీ వివరిస్తూ కరపత్రాలు పంచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుచానూరులో మౌలిక సదుపాయాలు అధ్వానంగా ఉన్నా యని ఆగ్రహించారు. మేజర్ గ్రామపంచాయతీ అయిన తిరుచానూరులో ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్కెట్ లేకపోవడం హాస్యాస్పదమని అన్నారు. రాబో యే టిడిపి ప్రభుత్వంలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ రెడ్డి, రమణా రాయల్ తిరుచానూరు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, జనసేన తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రాయల్, చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి తిరుపతి రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు మునికృష్ణారెడ్డి తిరుచానూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తెలుగు యువత హరే రామ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఆర్థిక లావాదేవీలపై అవగాహన కలిగిఉండాలి :బ్యాంక్ మేనేజర్

**కార్వేటినగరం(మేజర్ న్యూస్):** బ్యాంకులో జరిగే ఆర్థిక లావాదేవీలు, నగదు డిపాజిట్, ఋణాలు వాటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రోహిత్ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఫైనాన్సియల్ లిటరసీ వారోత్సవాలలో భాగంగా చిత్తూరు జిల్లా లీడ్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరిష్ ఆధ్వర్యంలో ఆర్థిక వనరులపై అవగాహన కల్పించే క్విజ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు 5 టీమ్ లుగా విభజించి క్విజ్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం ఉత్తమ ప్రతిభ కనబరిచినా వారికి బ్యాంక్ మేనేజర్ రోహిత్ చేతుల మీదుగా వరుసగా మొదటి బహుమతి గా రూ.4 వేలు, రెండవ బహువతి గా రూ.3 వేలు, మూడవ బహుమతిగా రూ.2 వేలు, మిగిలిన టీవ్ లకు రూ.500 లెక్కన నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు అన్ని వర్గాలకు, అన్ని రంగాల వారికి ఉపయోగపడే వనరుగా అభివృద్ధి చెందుతున్నదని, నగదు రహిత లావాదేవీలు సైతం బ్యాంకు నుంచే జరుగుతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాలసుబ్రమణ్యం అచారి, సుబ్బారావు, హరిబాబు, కార్తిక్, జోగి ప్రసాద్, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగ్గా పారిశుద్ధ్య కార్యక్రమాలు :మేయర్ అముద



పనితీరును పరిశీలిస్తున్న నగర మేయర్ అముద.

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మెరుగ్గా చేపట్టాలని నగర మేయర్ ఎస్. అముద ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. మేయర్ శనివారం ఉదయం 5వ వార్డు సచివాలయం పరిధిలోని విజయానగర్ 1, 2, 3 వీధులు, మురుగాన పల్లి రోడ్డు, కామేశ్వర్ నగర్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. వీధుల్లో ఎక్కడా వ్యర్థాలు కనిపించరాదని, ప్రతిరోజు క్రమం తప్పకుండా తొలగించాలన్నారు. మురికినీటి కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తొలగించాలని, దోమలను నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్లాప్ ఆటోల ద్వారా జరుగుతున్న చెత్త సేకరణను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి... బియ్యపు వాణి రెడ్డి

**తొట్టంబేడు మేజర్ న్యూస్** ...ఎన్నికల ప్రచారంలో భాగంగా తొట్టంబేడు మండలం శ్రీ కృష్ణాపురం, కారాకొల్లు మరియు హరిజనవాడ, తుమ్మలగుంట, దుముదురు గ్రామాలలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి భార్య వాణి రెడ్డి బియ్యపు శ్రీవాణి రెడ్డి పర్యటించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నకు తోడుగా ఉంటామన్న ఆ ప్రాంత ప్రజలు తెలిపారు, జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నా యంటూ జనం మెచ్చుకోలు, ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది, తమ గ్రామానికి విచ్చేసిన బియ్యపు శ్రీవాణి రెడ్డికి సర్పంచ్ లత, ఎస్ చంద్రయ్య, బీ చెంచు, కృష్ణయ్య, ఎం రాజేష్, సురేష్, చిరంజీవి ,శివ ,వెంకటేశ్వర్లు మనీ, సుబ్రహ్మణ్యం, బాబు ,వీరరాఘవులు, చంద్ర, బత్తయ్య , దశయ్య ,వెంకటరమణ, రవీంద్ర, వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు , మనీ ,ప్రవీణ్, హరిప్రసాద్, కె వెంకటయ్య, కె నాగయ్య ,వినోద్, ఆనంద్, రవి, గుణశేఖర్, గోవర్ధన్, ముని ,రాజారెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె మని ,ఈశ్వరయ్య వెంకటకృష్ణ, చంద్రబాబు ,గోవర్ధన్ చెంగాలమ్మ, వెంకటాచలం, వెంకటరమణ తదితరులు ఘన స్వాగతం పలికారుమండల అధ్యక్షుడు ఉన్నం వాసు నాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ, కొవి చంద్రయ్య నాయుడు, వైస్ ఎంపీపీ గెరాట రెడ్డి, సుబ్రహ్మణ్యం, రాజేంద్ర పాల్గొన్నారు,

# మహిళలకు ఆర్థిక భరోసా కల్పించింది టీడీపీ

**ఉపాధి కల్పనకు నా భర్త పులివర్తి నాని అండ... తుడా నిధులపై ఎమ్మెల్యే లెక్కలు చెప్పాలి**

**ప్రజాధనం దుర్వినియోగంపై నిజానిజాలు నిగ్గు తేలాలి... బిటీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు భరోసా కల్పించింది టీడీపీయేనని చిత్తూరు జిల్లా తెలుగు దేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చిన్న గొట్టిగల్లు మండలం, తిప్పిరెడ్డిగారి పల్లి పంచాయితీలో పర్యటించా రు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆ మెకు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. టీడ ీపీ, జనసేన ఉమ్మడి మేని ఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చి, మహిళాభి వృద్ధికి బాటలు వేసింది చంద్రబాబు నాయుడు అన్నారు.టీడీపీని గెలిపించుకుంటే మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్ర యాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సి లిండర్లు, అమ్మకు వం దనం కింద రూ. 15వేలు, 18 ఏళ్లు దా టిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తా రన్నారు. మహిళ లకు ఉపాధి కల్పించే దిశగా కుప్పం తరహాలో టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీని తీసుకొచ్చేందుకు పులివర్తి నాని కృషి చేస్తారని హామీ ఇ చ్చారు. తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి అనేది దూరదృష్టితో ఇచ్చిన కా ర్యక్రమమని.. భవిష్యత్ అవసరాలను గు ర్తించి కార్యక్రమాలు తెచ్చే పార్టీ తెలుగు దేశం అన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని భారీ మెజారిటీతో గెలిపిం చాలని కోరారు.తుడా నిధులపై ఎమ్మెల్యే లెక్కలు చెప్పాలి..తిరుపతి అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ (తుడా) నిధులు భారీ స్థాయిలో దుర్వినియోగం చేశారని పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. సమాచారం హ క్కు చట్టం ద్వారా వివరాలు కోరిన ఇవ్వ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ద్వా రా కోరిన స్పందించలేదని దీంతో అను మానాలు బలమయ్యాయన్నారు. నిజంగా అవినీతి జరగలేదంటే వివరాలు వెల్లడిం చడానికి భయమెందుకని ప్రశ్నించారు. తుడా నిధులపై శ్వేతపత్రం విడుదల చే యాలని పులివర్తి సుధారెడ్డి డిమాండ్ చేశా రు. లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు తుడా కార్యక్రమం ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలుపుతారని హెచ్చరించారు.

మొదటి పేజీతరువాయి....

## చిత్తూరు ఎంఎల్ఏ జంగాలపల్లిరాకతో జనసేనలో జోష్

గత ఎన్నికల్లో చిత్తూరు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ఐదు సంవత్సరాలు పాటు పార్టీ ఆ దేశాలను శిరసావహించి పార్టీ కార్యక్రమాలలో ముమ్మరంగా పాల్గొన్నారు. చిత్తూరులో జరిగిన బీసీ సాధికారతా బస్సు యాత్రలో రానున్న ఎన్ని కలలో జంగాలపల్లి శ్రీనివాసులకు తిరిగి చి త్తూరు ఎమ్మెల్యే టికెట్టును కేటాయిస్తున్నట్లు మం త్రులు ప్రకటించారు. అయితే వెంటనే ఆర్టీసీ ఉపాధ్యక్షుడిగా ఉన్న విజయానంద రెడ్డి మంత్రుల ప్రకటన ఖండించారు. అభ్యర్థులను ప్రకటించే అధికారం ముఖ్యమంత్రికి తప్ప వేరే ఎవరికీ లేద న్నా.రు దీంతో పార్టీలో తర్జనభర్జనలు జరిగాయి. చిత్తూరు ఎమ్మెల్యే టికెట్టు విజయానందరెడ్డిని వ రించింది. దీంతో బలిజ సామాజిక వర్గం రాయ లసీమలో తమ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆందోళనకు పిలుపునిచ్చారు. వా రిని సమాధాన పరుస్తూ జంగాలపల్లి శ్రీనివాసులు రాజ్యసభ అభ్యర్థిగా వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అయితే కొద్ది రోజులకే రాజ్యసభ సభ్యుల జాబితాలో మార్పులు చోటు చేసుకుంది. జంగాలపల్లి శ్రీనివాసులు కాకుండా మరో వ్యక్తికి రాజ్యసభ సీటును కేటాయించారు. ఆనాటి నుంచి జంగాలపల్లి శ్రీనివాసులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. శాసనసభ, రాజ్యసభ సీట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించి మళ్లీ మొండిచెయ్యి చూప డంతో జంగాలపల్లి శ్రీనివాసులు అసంతృప్తిగా ఉన్నారు. ఆయన వర్గం కూడా బభగ్గుమం టో ంది. బలిజ సంఘం నాయకులు ఈ విషయంలో ఆందోళనలకు సిద్ధమయ్యారు. అయినా కూడా వైసిపి అధిష్టానం ఏ మాత్రం స్పందించలేదు. మున్సిపాలిటీలో కూడా జంగాలపల్లి శ్రీనివాసులు రావలసిన బిల్లులను అధికార పార్టీ పెండి ంగ్ లో పెట్టినట్లు సమాచారం. వీటన్నిటి దృష్ట్యా జంగాలపల్లి అవమానాలను భరిస్తూ వైసీపీలో కొ నసాగడం కన్నా పార్టీ మారడం శ్రేయస్కరమని భావించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా జనసేన పార్టీలో చేరడానికి తన వర్గంతో పాటు జంగాలపల్లి సిద్ధమయ్యారని సమాచారం. తొం దరలోనే ఆయన జనసేన తీర్థం పుచ్చుకోనున్నారని సమాచారం.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరంలో ఉన్న రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ నిర్వహించారు. ఈ పరీక్షల్లో3 43 మంది పరీక్షలు హాజరు కావలసి ఉండగా దీంట్లో 21 మంది గైర్ హాజరైన చీఫ్ సూపర్ స్వరూప తెలిపారు. డిపార్ట్మెంట్ అధికారిగా విజయ సింహ వ్యవహరించారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ తెలిపారు. శనివారం పచ్చికాపలంలో పల్స్ పోలియో కార్యక్రమం పై ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేపించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి లో బిజెపి ఓబీసీ మోర్చా సమావేశం

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణిలో బిజెపి ఓబీసీ మోర్చా సమావేశం ఓబీసీ మోర్చా కోశాధికారి శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా అధ్యక్షులు పాండురంగ ఆచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు బడుగు బలహీన వర్గాల కొరకు అమలులోనికి తీసుకొచ్చిన పథకాల గురించి శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నక్క రామచంద్రయ్య మండల ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటరమణ, స్వచ్ఛభారత్ మండల ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం, కిసాన్ మోర్చా మండల ప్రెసిడెంట్ గౌదమాకులపల్లి మక్కిల సుబ్రహ్మణ్యం, గడ్డురు వెంకట్రాంరెడ్డి ,బనకందొడ్డి సుబ్రహ్మణ్యం యాదవ్,నేలపల్లి నరసింహులు, బెరబెల్లి రామయ్య లింగాపురం చంద్రబాబు, సొన్నేపల్లి శివయ్య,రాజుపల్లి గోవిందు, అమ్మరాజు పల్లి మునీశ్వర, నేలపల్లి కోదం డ చారి, పంజాజని సత్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**తిరుచానూరు,మేజర్‌న్యూస్ :**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాల కృష్ణ రావు కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాల కృష్ణ రావు కు ఆలయం వద్ద ఏఈఓ రమేష్, సూపరిండెండెంట్ శేషగిరి, ఏవీఎస్ఓ వై. సతీష్, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, సీనియర్ అర్చకులు బాబు స్వామి ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ధ్వజస్తంభానికి మ్రొక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తులను దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం చేసి అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు.



## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. కార్వేటినగరం చెందిన ఎంపీపీ లతా బాలాజీ, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ సమ న్వయకర్త కృపా లక్ష్మి వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ బా బు మాట్లా డుతూ ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇ లాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్ర మాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకో వచ్చని తెలిపారు. ఈ కార్య క్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

తిరుమల, మేజర్‌న్యూస్:తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శి ంచు కున్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ., రాష్ట్ర మం త్రి కారంపూడి నాగేశ్వరరావు, టీడీపీ రెబల్ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, టిడిపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామిలు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కృపాలక్ష్మికి అభినందనలు



కృపా లక్ష్మిని అభినందిస్తున్న రోసి రెడ్డి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**గంగాధర నెల్లూరు వైసీపీ సమన్వయకర్తగా నియమితురాలైన కృపా లక్ష్మిని మాంబేడు మాజీ ఎంపీటీసీ బండి రోసి రెడ్డి శనివారం ఆమెను కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా పేరుమాల్లపల్లి ఎంపీటీసీ సభ్యులు తోకల మురళి రెడ్డి కృపా లక్ష్మిని కలిసిన అభినందించారు.

## కృష్ణమాచారికి నివాళులర్పించిన టిడిపి నాయకులు

**రామచంద్రాపురం,మేజర్ న్యూస్...** మండలంలోని అనుపల్లి గ్రామానికి చెందిన తాండాయం కృష్ణమాచారి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. శనివారం ఉదయం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరీలు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీపీడి బిందు మాధవి, టిడిపి యువ నాయకుడు బండి విజయ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్ మునిరత్నం నాయుడు, రాంపురి అల్లేయ్య ఎద్దుల రాకేష్ రెడ్డి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆర్మీ రిక్రూట్మెంట్ కు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరణ

**జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి ఆర్. విజయ శంకర్ రెడ్డి**



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ లో వివిధ పోస్టులకు నియమకాలకు నూతనంగా ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి ఆర్. విజయ శంకర్ రెడ్డి శనివా రం ఒక ప్రకటన లో తెలిపారు.ఈపోస్టులకు ఎనిమిదో తరగతి ,ఐటిఐ ,10 ం 2, ఇంటర్మీడియట్ విద్యార్హతతో 17 సంవత్సరాల అరు నెలల వయస్సు నుంచి 21 సంవత్సరాలు వయసు గలిగిన అభ్యర్థుల నుండి అగ్ని వీర్ టెక్నికల్ , జనరల్ డ్యూటీ, నాన్ టెక్నికల్ , స్టోర్ కీపర్ , ట్రేడ్స్ మాన్ పోస్టుల నియమకానికి మార్చి 22, 2024 వరకు అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ రిక్రూట్మెంట్ కి సంబంధించి సందేహాల నివృత్తికి హెల్ప్ లైన్ డస్ట్ నెంబర్ 0863 – 2230008 సంప్రదించాలని ఆయన తెలియజేశారు . దళారుల వలలో పడద్దని ఇండియన్ ఆర్మీ నియామకాలు పూర్తిగా ప్రతిభ ఆధారంగా నిష్పక్షపాతంగా జరుగుతాయని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు.



## వివేక హత్య కేసును సిబిఐ విచారణ చేపట్టాలి

### మాజీ గంగమ్మ గుడి చైర్మన్ ఆర్ సి మునికృష్ణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**మాజీ మంత్రి వైయస్ వివేకానంద హత్య కేసులో జగన్ పాత్ర పై సిబిఐ విచారణ చేపట్టాలని, వైసిపి పార్టీ ఫ్యాన్ గుర్తు తొలగించి గొడ్డలి గుర్తు పెట్టుకోవాలని మాజీ గంగమ్మ గుడి చైర్మన్ టిడిపి కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ విమర్శించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ తన రాజకీయ లబ్ధి కోసమే వైయస్ వివేకానంద రెడ్డిని హత్య చేశారన్నారు. గొడ్డలి తోనే వైయస్ వివేకచనిపోయారని జగన్ కు ముందుగా ఎలా తెలుసని ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి కూతురు సునీతమ్మ సిబిఐ విచారణ పిటిషన్ వేస్తానని అంటే ఎందుకు ఆపారో ప్రజలందరికీ తెలుసన్నారు. జగన్ సీఎం అయిన తర్వాత సిపి విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కు తీసుకున్నారో ఇందులో ఏం మతలగుందో అని అనుమానం వ్యక్తం చేశారు. హత్య కేసులో నిందితులను జగన్ రక్షించడం వెనక ఆంతర్యం ఏమిటో ప్రజలు అందరికీ తెలుసని గుర్తు చేశారు. నేడు వైసీపీ ప్రభుత్వంలో బాబాయ్ హత్య కేసు విచారణ పురోగతి ఎందుకు ఆగిపోయిందో సునీత అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. తన తండ్రికి జరిగినట్టు ఎవరుకు జరగకూడదని న్యాయం చేయాలని పోరాడుతుంటే అడ్డుపడింది ఎవరో అని ప్రశ్నించారు. ఇంత పెద్ద హై ప్రొఫైల్ కేసులో కూడా జాప్యానికి కారణం ఇప్పటివరకు సిబిఐ కు తెలియదా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నేడు జగన్ చెల్లి సునీత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో వైసిపి దురాగతాలకు ప్రతి ఒక్కరూ బాధితులే అని గుర్తు చేశారు. ఒక నిమిషం కూడా సీఎం కుర్చీలో కూర్చుని అర్హత జగన్ కు లేదని దుయ్యబట్టారు. సొంత చెల్లికి దొరకని న్యాయం రాష్ట్రంలో మహిళలకు ఏం న్యాయం చేస్తారో ఆలోచించుకోవాలన్నారు. ఎన్నికలు హత్య రాజకీయాలకు, అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం అని స్పష్టం చేశారు. జగన్ చెల్లి సునీత చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టిడిపి అండగా ఉంటుందన్నారు. వివేక హత్య కేసు విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సిబిఐ చేత జగన్ పాత్ర పై విచారణ చేపట్టి ఒకే హత్య కేసులో నిందితుడుగా కలపాలని డిమాండ్ చేశారు. ప్రజలు రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు, పవన్ కూటమి అభ్యర్థులను సైకిల్ , గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నగర కార్యదర్శి మహేష్ యాదవ్, శ్రీనివాసులు మాట్లాడుతూ, బాబాయిని హత్య చేసింది ఎవరు అనేది పులివెందులలోని పూల మార్కెట్ వద్ద అడిగితే చెబుతారని ఈ విషయం సిబిఐ ఎందుకు తాచారం చేస్తుందో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఆర్ పి శ్రీనివాసులు, కరాటే చంద్ర, ఎస్వీఎం శ్రీధర్, సుబ్బ యాదవ్, సుధాకర్ రెడ్డి, నాగ ప్రతాప్, జగ్గా పాల్గొన్నారు

## నా తండ్రి పులివర్తి నాని ప్రజలకు అండగా ఉంటారు

### సానుకూల దృక్పథంతో విజయాలు సాధించాలి.. టిడిపి యువనేత పులివర్తి వినీల్



**చంద్రగిరి,మేజర్‌న్యూస్**:చదువుతున్న యువత చేతిలోనే దేశ ఉజ్వల భవిష్యత్తు నిర్మితమవుతుందని నమ్మే వ్యక్తి నా తండ్రి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని" అని ఆయన తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా శనివారం చంద్రగిరి మండలం, కొటాల పంచాయితీలో ఆ యన పర్య టించారు. ఈ సందర్భంగా జనసేన టీడీపీ నా యకులు ఆయనకు ఘన స్వాగతం ప లికారు. ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. టీడీపీ, జనసేన ఉ మ్మడి మేని ఫెస్టోలోని అంశా లను ప్రజలకు వివరించారు. యువతలోనిరంతరం అధ్యయన సామర్థ్యాలు పెంపొం దిం చు కోవడానికి, సానుకూల దృక్పథంతో లక్ష్యాన్ని సమర్ధంగా అధిగమిం చడానికి కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించి, చేయూత నిచ్చేది పులివర్తి నాని అని వినీల్ పేర్కొన్నారు. ప్ర స్తుతం ప్రభుత్వం జాబ్ క్యాలెండర్, మోగ డిఎస్సీల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడమే కాకుండా సంపద సృష్టించగల నారా చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తిని మళ్లీ సీఎంగా ఎన్నుకోవాలని కోరారు. అలాగే పులివర్తి నాని ఇప్పటి నుంచే పరిశ్రమల ఏర్పాటు, మౌళిక వసతుల కల్పన, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారని అన్నారు. యువత, నిరుద్యోగులు, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆత్మరక్షణ ఎంతో అవసరం - ప్రొఫెసర్ ఉమాదేవి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**నేటి ఆధునిక సమాజంలో అనేక విధాలుగా సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో మహిళలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.డి. ఉమాదేవి తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మహిళలకు నిర్వహించిన సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా కార్యక్రమం శనివారంతో ఘనంగా ముగిసింది. డాక్టర్.డి. ఉమాదేవి మాట్లాడుతూ మహిళలు స్వీయ శిక్షణ మెలకువలతో సమాజంలో ఎదురయ్యేటటువంటి ఇబ్బందులను ఆత్మవిశ్వాసంతో రక్షణ పొందవచ్చన్నారు. వారం రోజులు పాటు జరిగిన ఆత్మ రక్షణ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు ధనంజయులు నేర్పారన్నారు. విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా, ఆత్మస్థైర్యాన్ని నింపుకొని స్వీయ రక్షణ మెలకువలతో ఇబ్బందులు ఎదురైనప్పుడు వాటిని ఎలా తిప్పికొట్టి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో నేర్పించారు. మహిళా అధ్యయన కేంద్ర హెడ్ ఇన్చార్జ్ డాక్టర్.పి.నీరజ మాట్లాడుతూ ఆత్మరక్షణ శిక్షణ అనేది ఒక జీవన నైపుణ్యం, ఇది అమ్మాయిలు తమ పరిసరాలను గురించి మరింత అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ సమయంలోనైనా ఊహించకుండా జరిగే వాటిని ఎదుర్కో వడానికి మనం సిద్ధంగా ఉండడానికి సహాయపడు తుందని తెలిపారు. ఆత్మరక్షణ శిక్షణతో ప్రమా దాల నుండి మనల్ని మనం రక్షించు కోవడమే కాకుండా, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిన కారణంగా ఎదురవుతున్న అనేక అనా రోగ్య సమస్యల నుండి కూడా దూరంగా ఉండగలమని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళ అధ్యయన కేంద్ర రీసర్చ్ అసిస్టెంట్ డాక్టర్. ఎం.ఇంద్రాణి సహకారాలు అ ందించారు. అనంతరం శిక్షణలో నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

మొదటిపేజీతరువాయి....



## సింహ వాహనంపై కొలువైన కల్యాణ వెంకన్న....

వాహనం ముందు వృషభాలు, గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**ముత్యపు పందిరి వాహనంపై భక్తులను కనువిందు చేసి కళ్యాణ శ్రీనివాసుడు**

కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ముత్యపుపందిరి వాహనంపై స్వామివారు కటాక్షిస్తారు. ముత్యపు పందిరి వాహనంపై కొలువైన కళ్యాణ వెంకటేశ్వర స్వామి కి భక్తులు కర్పూర నిరాజనాలు సమర్పించారు. శ్రీనివాస్ మంగాపురం గోవిందా నామ స్మరణలతో మారు మ్రోగింది.ఈ కార్య క్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వర లక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆరంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

### జిల్లాలో మొదటి రోజు 27617 విద్యార్థులు హాజరు : ఆర్.ఐ.ఓ.

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నేటి నుండి మొదలయ్యాని ఆర్.ఐ.ఓ. జి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు జిల్లాలో ఈ పరీక్షలకు కేటాయించిన 87 పరీక్ష కేంద్రాలలో 28292 మంది విద్యార్థులు రాయనున్నారని, ఇందులో భాగంగా మొదటి రోజు పరీక్షలకు 27617 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 675 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులు పరీక్షల సమయం కంటే ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సమయం దాటిన తరువాత పరీక్షకు అనుమతి ఉండదని సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు తగిన మౌలిక వసతులు ఏర్పాటు, బందోబస్తు ఏర్పాటు, విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు వెళ్ళేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని తెలిపారు.

## ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి

మొదటిపేజీతరువాయి....

కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం అమలు, వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా తీసుకుంటున్న చర్యలు, వైద్య ఆరోగ్య శాఖ మరియు కుటుంబం సంక్షేమ కు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష, సంతృప్త స్థాయిలో అర్హులైన అందరికీ ఆరోగ్యశ్రీ కార్డుల డిస్ట్రిబ్యూషన్, పరిశ్రమలకు భూ కేటాయింపు పెండింగ్ అంశాలు, ఎంఎస్ఎంఈ క్లస్టర్ ఏర్పాటు పురోగతి, ధాన్యం సేకరణ, పల్స్ పోలియో అంశాలపై కలెక్టర్ల స్పందన వంటి పలు అంశాలపై సంబంధిత కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ గారు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ మూడవ దశ రీ సర్వే, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, కరువు మండలాల్లో ఉపాధి హామీ పనులు షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సరిపడా గుర్తించాలని, త్రాగు నీటి ఎద్దడి వచ్చే కరువు మండలాలను గుర్తించి వాటిలో నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి అని, ఎలాంటి అలసత్వం ఉండరాదని అన్నారు. ఎంఎస్ఎమ్ఈ సర్వే, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని సూచించారు. రోజువారీ ధాన్యం ధరలు సిఎం యాప్ లో అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. క్యాన్సర్ సర్వే ఎంపిడిఓ యంత్రాంగం వాలంటీర్లు రెండు గృహ సందర్శనలు చేసేలా వేగవంతం చేయాలనీ, ఎఎన్ఎం గృహ సందర్శన చేసి టెస్టింగ్ లు షెడ్యూల్ మేరకు జరిపేలా చూడాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కార్డులు శతశాతం పంపిణీ చేసి ఈ కెవైసి అప్డేట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ ప్రతి కుటుంబం డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకుని అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. రేపు నేషనల్ ఇమ్యునైజేషన్ డే జిల్లాలో పల్స్ పోలియో విజయవంతానికి కృషి చేయాలని, అన్ని వర్గాల వారు ఇందుకు సహకరించాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, పథక సంచాలకులు డ్వామా శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి జయరాజ్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర నారాయణ, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్ రెడ్డ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో డయల్ ఈవో కార్యక్రమం

### భక్తులవద్ద నుంచో సలహాలు సూచనలు తీసుకున్న ఈవో ధర్మరెడ్డి



**తిరుమల, మేజర్‌న్యూస్**:తిరుమలలో డయల్ యువర్ ఈవో కార్యక్ర మాన్ని శనివారం ఉదయం స్థానిక అన్నమయ్య భవన్‌లో నిర్వహించారు. భక్తుల సందేహాలకు ఈవో ధర్మారెడ్డి సమాధానం ఇచ్చారు. అనంతరం మీడియా సమావేశంలో ఈవో మాట్లాడుతూ. వేసవి సమయంలో ఎస్ఎస్డి., ఎస్ఈడీ టికెట్ల పెంపుపై త్వరలో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రత్యేక పర్వదినాల్లో మినహా మిగిలిన అన్ని సమయాల్లో విరివిగా లడ్డూలు అందిస్తున్నామని అన్నారు. పెంచిన లడ్డూల రేట్లు తగ్గించడం వీలుకాదన్నారు. అంగ ప్రదక్షిణ టోకన్లు ఆన్ లైన్ లో మాత్రమే భక్తులు బుక్ చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో 19.06 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని అన్నా రు. ఇక శ్రీవారి హుండీ ఆదాయం రూ. 111.71 కోట్లు సమర్పిం చారన్నారు. 95.43 లక్షలు లడ్డూల విక్రయించినట్లు తెలిపారు.

# మీఇంటికి మంచి జరుగుంటే మాకు ఓటు వేయండి

## - ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ



వి.కోట పంచాయితీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకటేగౌడ

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట పంచాయతీకి సంబంధించి సిద్దార్థ నగర్‌లో రూ20 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పూర్తి కాబడిన సిసి రోడ్డును, ఖాజీపేటలో రూ 20లక్షల ఎన్‌ఆర్‌జిఎస్, పంచాయతీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డులను, వాసవీ కన్యకాపరమే శ్వరి వీధి నందు రూ.6లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును, అంబేద్కర్ నగర్ నందు రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనంను, నెహ్రూ వీధిలో రూ 6.లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఈ పంచాయతీల్లో ప్రచారం చేశాం. ప్రతి చోటా రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరారు. వైసీపీ అధికారంలోకి రాగానే రోడ్ల నిర్మాణం చేపట్టాం. అది మా ప్రభుత్వ నిబద్దత.. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల సంక్షేమం కోసం ఆలోచించిన వ్యక్తి జగనన్న ప్రజలరా ఆలోచించండి, గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడాను గమనించండి. మీకు మీ కుటుంబానికి, మీ ప్రాంతానికి మంచి జరిగింటే రానున్న ఎన్నికల్లో మరోమారు జగన్ అన్నను అధికారంలోకి తీసుకురండి. పరిధిలోని నెహ్రూ వీధి నందు 5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును,కరకట్ట వీధిలో రూ. 25 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్డుకు భూమి పూజ, ముదిమడుగు నందు రూ.12లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన సిసి రోడ్డులు, వినాయక నగర్లో రూ 5లక్షల గ్రామ పంచాయతీ నిధులతో పూర్తి కాబడిన అభివృద్ధి పనులను, నారాయణ నగర్,బాలాజీ నగర్ నందు రూ.5లక్షల గ్రామ పంచాయతీ నిధులతో పూర్తి కాబడిన సిసి రోడ్డులను, కుప్పం రోడ్డు నందు రూ5లక్షల నిధులతో వి.కోట పార్కుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గతంలో సచివాలయం అంటే అమరావతి ఇప్పుడు సచివాలయం అంటే ఊరికో, వార్డుకో సచివాలయం ఉంది. వలంటీర్లకు కేటాయించిన ఇళ్లకు అందిస్తున్న సేవలు అందిస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా సిసి రోడ్డు, డ్రైనేజీల నిర్మాణాలు జరుగుతున్నాయి. చంద్రబాబు హయాంలో బతిమలాడుకుంటేనే, పచ్చకండువాలు కప్పుకుంటేనే పథకాలు వచ్చేవి, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హతే ప్రామాణికంగా పథకాలు అందుతున్నాయి. ప్రశాంతంగా ఉన్న పలమనేరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగనన్నను గెలిపించుకోవాలి.. మరొక్కసారి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి నన్ను గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో వి.కోట మేజర్ గ్రామ పంచాయతీ పిఎన్. లక్ష్మమ్మ, రాష్ట్ర కార్యదర్శి పిఎన్.నాగరాజు, మండల ఎంపీపీ కె.యువరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ తమిమ్ ఖాన్, వైస్ సర్పంచ్ అక్మల్ బాషా, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు ఎస్సీ బీసీ సెల్ అధ్యక్షులు, కో ఆప్షన్ నెంబర్లు, ఎన్‌విజి టీం సభ్యులు, పిఎన్‌ఎన్ టీం సభ్యులు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై పోలీసులకు శిక్షణ

**- ఇప్పటికే 9 జిల్లాలకు చెందిన 80 మందికి వారం రోజుల పాటు శిక్షణ**
**- ఎన్నికల ప్రక్రియలో పోలీసు అధికారులు సిబ్బంది నిమగ్నం అవడంతో ఆన్ లైన్ ద్వారా శిక్షణ**
**- ఆరు జిల్లాల నుండి 2,900 మంది శిక్షణకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది**

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నూతన చట్టాలపై పోలీస్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ట్రైనింగ్ ఐజి వెంకటరామిరెడ్డి పర్యవేక్షణలో తిరుపతి పిటిసి, కళ్యాణిడాం నందు ఈ శిక్షణ నిర్వహించారు. ప్రిన్సిపల్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన మూడు కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, నాగరిక సురక్ష సంహిత, సాక్ష్య అధినీయంలపై శిక్షణ అందించారు. ఇప్పటికే 9 జిల్లాలకు చెందిన 80 మందికి రెండు బ్యాచ్ ల పోలీస్ అధికారులకు నేరుగా శిక్షణ ఇవ్వడం జరిగింది. సార్వత్రిక ఎన్నికలు 2024 ప్రక్రియ బాధ్యతలలో పోలీసు అధికారులు, సిబ్బంది తలమునకలు అవుతుండడంతో శిక్షణ కార్యక్రమాన్ని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్ లో నిర్వహించారు. అందులో భాగంగానే మొదటి విడతగా ఆరు రోజులపాటు ఆన్లైన్లో వర్చువల్ తరగతులు బోధించారు. ఈ శిక్షణ తరగతులకు తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాలకు చెందిన సుమారు 2,900 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరై నూతన భారత శిక్షాస్మృతి చట్టాలపై శిక్షణ పొందారు.ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించడంలో తోడ్పడిన డిఎస్పీలు రామకృష్ణ, శ్రీనివాసులు, మురళి నాయక్, రాజారావు, పిటిసి కళ్యాణి డాం అధ్యాపక అధికారులను పిటిసి ప్రిన్సిపల్ ఎం.కే.రాధాకృష్ణ అభినందించారు.






# కేంద్రమంత్రికి ఘన సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్రమంత్రి మురుగన్ ను బిజెపి నాయకులు ఘనంగా సత్కరిం చారు. శనివారం తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతికి చేరుకున్న కేంద్ర మంత్రి మురుగన్ ను అలిపిరి గరుడ సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువతో ఘనంగా సత్కరించారు. మరోసారి రాజ్యసభకు ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ త్వరలో ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్నదని మరోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి, ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి అధికారం చేపట్టడానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ రాజేంద్రన్, ప్రభాకర్ నాయుడు, జనార్దన్ రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయకులు రాజా, దొరై, శ్రీనివాసులు, బాబు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు రద్దు చేయండి

**- జనసేన పార్టీ ఇంచార్జ్ కోటా వినుత చంద్రబాబు**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి డి.యస్పిగా నూతనంగా నియమితులైన ఉమా మహేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిధిలో ఉన్న జనసేన పార్టీ కార్యకర్తల పైన పోలీసులు బలవంతపు బైండ్ ఓవర్ కేసులు, రౌడీ షీటర్ కేసులు నమోదు చేస్తామని బయభ్రాంతులకి గురి చేస్తున్నారని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి బలవంతపు తప్పుడు కేసులు నమోదు చేస్తామని కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం సరికాదని, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం నియోజకవర్గంలో జనసేన పార్టీ చేసే కార్యక్రమాలకు నిష్పక్షపాతంగా సహకరించాలని కోరడం జరిగింది. ఫోటో రైట్ అప్ శ్రీకాళహస్తి డిఎస్పి తో జనసేన పార్టీ నాయకులు

# అశ్వగంధ చూర్ణంతో... ఆరోగ్యం పదిలం

**- మొక్క నాటే విధానం వాటి ప్రయోజనాలపై అవగాహన**
**- సమావేశానికి హాజరైన రైతులు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు**
**- సమావేశంలో పలువురు వక్తల వెల్లడి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అశ్వగంధ చూర్ణాన్ని మనిషి తీసుకోవడం వల్ల శరీరంలోని పలు రోగాలను దూరం చేసుకోవచ్చని ఆయుష్ మంత్రిత్వ శాఖ వైశ్య పరిశోధన అధికారి డాక్టర్ జితేంద్ర కుమార్ వెల్లడించారు. తిరుపతి శ్రీ పద్మావతి మహిళ యూనివర్సిటీలోని సావేరి సమావేశ మందిరంలో శనివారం తిరుపతి స్థాపించబడిన సాయి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఎస్ ఆర్ కే ఈ) ఫౌండర్ అధ్యక్షులు డాక్టర్ డి. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డ్ మినిస్టర్ ఆఫ్ ఆయుష్ గవర్నమెంట్ ఆఫ్ భారత్ ఏపీ మెడిసినల్ అండ్ ఆరోమేటిక్ ప్లాంట్స్ బోర్డు సహాయ సహకారాలతో అశ్వగంధ చూర్ణం తీసుకోవడం వల్ల మనిషికి కలిగే లాభాలు అలాగే అశ్వగంధ మొక్కను రైతులు ఏ విధంగా సేంద్రీయ పద్ధతిలో సాగు చేయడంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయుష్ మంత్రిత్వ శాఖ వైశ్య పరిశోధన అధికారి డాక్టర్ జితేంద్ర కుమార్, ఎస్ వి ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్ ఎస్వీ యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ వైవిరామిరెడ్డి సాయి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ డి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర కుమార్ మాట్లాడుతూ అశ్వగంధం స్వర్ణం మనిషి తీసుకోవడం వలన ఒత్తిడిని ఎదుర్కోన వచ్చునని నిద్ర బాగా పడుతుందని బ్లడ్ షుగర్ కొవ్వు స్థాయిలను తగ్గిస్తుందన్నారు. అలాగే కండరాల బలం ఓర్పు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని స్రి పురుషులలో సంతానోత్పత్తిని మెరుగుపరచడానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. దృష్టి జ్ఞాపకశక్తిని మెరుగుపరిచి గుండె ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో సహాయం పడుతుందని తెలియజేశారు. ఎస్ వి యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ వైవిరామిరెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ జబ్బులు రాకుండా కాపాడుతుందని అశ్వగంధ వెంట్రుకల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి నరాల బలహీనుతను తగ్గిస్తుంది అన్నారు. అనంతరం డాక్టర్ డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అశ్వగంధ చూర్ణం మనిషి తీసుకోవడం వల్ల పలు రోగాలను మటుమాయం చేయవచ్చునన్నారు. అశ్వగంధ మొక్కను పెంచడం ద్వారా ఒకపక్క మనిషి ఆరోగ్యంతో పాటు మరోపక్క వారి కుటుంబం ఆర్థికంగా ఎంతో ముందుకు వెళుతుందన్నారు. ఈ మొక్క ఒక మీటర్ వరకు పెరుగుతుందని ఎక్కువగా మన దేశంలోనే కాకుండా ఉత్తర ఆఫ్రికాలో సేంద్రియ పద్ధతి ద్వారా సాగు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అశ్వగంధ వేర్లు బాగా ఏంటిది తర్వాత గ్రీటింగ్ చేసుకొని ప్యాక్ చేసుకోవాలన్నారు. ఆరబెట్టిన వేర్లు ఒక ఎకరానికి 200 కిలోలు వస్తాయని కిలో 225లు పలుకుతుందన్నారు. అయితే నేల స్వభావం వాతావరణ పరిస్థితులు మార్కెట్ సరళి ఆర్థిక అంశాలను పట్టి అశ్వగంధం మొక్క పెరుగుతుందన్న విషయాన్ని ప్రతి రైతు గ్రహించాలన్నారు. మరిన్ని వివరాలకు 9550315713, 9391644227 లను సంప్రదించవచ్చునన్నారు. అనంతరం పరివర్తన సేవా సంస్థ ప్రతినిధి పి అమర్నాథ్ అశ్వగంధ చూర్ణం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహకులు గంగాధరం జతాస్ హెర్బల్ లిమిటెడ్ డాక్టర్ జేఎల్ఎన్ శాస్త్రి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మహిళ వ్యవసాయ రైతులు సేంద్రియ వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రజలకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో ఎన్ఎస్ఎస్ యూనిట్ 20, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.రుక్మిణి ఆధ్వర్యం, లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని మూడో రోజు శనివారం బుచ్చినాయుడు పల్లె గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ ఇంటింటి సర్వే చేపట్టి ప్రజలకు కావలసిన అవసరాలను గుర్తించి ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు, గ్రామస్తులు ఏపీఎస్ఆర్టీ బస్సు సౌకర్యం గురించి, ఆరోగ్య కేంద్రం గురించి ప్రాముఖ్యత అవసరాన్ని గుర్తించి వాలంటీర్లకి తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యాంటీబయాటిక్ డ్రగ్ రెసిస్టెన్స్ అధిక మొత్తంలో వాడుతున్న మందుల ప్రమాదకర శాతాన్ని రకరకాల జబ్బుల గురించి నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా లావణ్య



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ జిల్లాలో కీలకమైన తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా డి.లావణ్య నియమితులయ్యారు. అనంతపురం జిల్లా, రాయదుర్గంకు చెందిన 2020 బ్యాచ్‌కు చెందిన లావణ్య సత్యసాయి జిల్లా అగళి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తించేవారు. పోలీస్ అధికారులు ఆదేశాల మేరకు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బదిలీపై వచ్చారు.

## టీడీపీ నాయకులు ఓటు ఉందా లేదా తెలుసుకోండి

### – తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** స్థానిక టీడీపీ కార్యాలయం నందు నియోజకవర్గ పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకారవం కార్యక్రమం గురించి శ్రీకాళ˘హస్తి పట్టణం, రూరల్, తొట్టంబేడు, ఏర్పేడు మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలతో అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ 45 రోజు ప్రతి ఒక్కరూ ఒక కఠినమైన దీక్షతో పని చేసి, ప్రతి గడపకు 4 సార్లు వెళ్లి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను మధుసూదన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

## ఎంఎస్ఎం ఈసర్వే పగడ్బందీగా నిర్వహించండి

**మొదటిపేజీ తరువాయి...**

అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మూడవ దశ రీసర్వేకి సంబంధించి 74 గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ ఆఫ్ హౌస్ సైటు లకు సంబంధించి 20,213 రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయడం జరిగిందని, ఈ ప్రక్రియని వేగవంతం చేయాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్‌కు సంబంధించి 82,483 పనులు ప్రారంభించగా 40,392 పనులు జరుగుతున్నాయని, 42, 091 పనులు పూర్తి అయ్యాయని, ఇందులో గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు, బిఎంసియులు, డిజిటల్ లైబ్రరీలు, పురోగతిలో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులను వంద శాతం పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని, ఈకేవైసీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని,, ఇప్పటి వరకు 3,15,807 కార్డులు పంపిణీ చేశారని, మిగిలిన ఆరోగ్యశ్రీ కార్డుల త్వరితగతిన పంపిణీని చేయాలన్నారు. నేడు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు.

# క్రీడా మైదానాన్ని కాపాడుకుందాం

### - టీడీపీ సీనియర్ నేత ఊక విజయ కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రకాశంరోడ్డు అంబెద్కర్ భవన్ నందు ఎస్వీ హై స్కూల్ పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నేత ఊక విజయకుమార్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఊక విజయకుమార్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర గల మైదా నాన్ని టిటిడి అవసరాల కోసం భవనాలను నిర్మించడం సబబుకాదని దీనిపై త్వరలో హై కోర్ట్‌లో పిల్ వేసేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలిపారు. పిల్ వేసేందుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని చెప్పారు. తరువాత పూర్వవిద్యార్థి సంఘ కన్వీనర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లా డుతూ పేద విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఈ మైదానాన్ని పాడు చేయడం తితిదే వారికీ తగదు అని వీలైనంత త్వరగా పిల్ వేసేందుకు పూర్వవిద్యార్థుల సహకారంతో ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు. తరువాత 1952 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణప్రసాద్, బయ్ యెన్ సేవ్ మధు, భాష్యం శ్రీనివాస్, సంగీత బాబు, ఎస్వి ఏం వెంకటేష్, భక్తవత్సలం, వీరమోహన్, అబ్దుల్లాహ్, ఖాసీం, దేవరాజులు, రాఘవేంద్ర, చిరంజీవి, రెడ్డెప్ప, బాల శివకుమార్, గోపి, రెహమతుల్లా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.





వైసీపీలో చేరుతున్న టిడిపి నాయకులు

## పలువురు వైసిపిలో చేరిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని చుక్కలనిడిగల్లు పంచాయతీ గిరిజన కాలనీలోని టీడీపీకి చెందిన 20 కుటుంబాల వారికి రష్ అధినేత, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలకు ఆకర్షితులై టిడిపి నుంచి వైసీపీలకు చేరడం జరిగిందన్నారు. అనంతరం అదే కాలనీలో నివాసం ఉంటున్న రమేష్, సుహాసిని ఇటీవల అనారోగ్యంలో మరణించారు. వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం పరామర్శించి సిపాయి భరోసా కింద 42 రకాల నితావసర వస్తువులు అందజేసి వారి కుటుంబాలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనీ బడుగు బలహీన వర్గాల వారు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నారని, గత ప్రభుత్వాల వల్ల బడుగులకు న్యాయం జరగలేదని, రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో జగనన్నను, నియోజకవర్గంలో మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, వడ్ల తంగాల్ బాలాజీ రెడ్డి, వెంకటాద్రి, పాస్టర్ దేవి ప్రసాద్, భాస్కర్, జగదీష్, దాము, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు ఏడుగురు విద్యార్థుల గైర్హాజరు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ద్వితీయ సంవత్సరము ఇంటర్ పరీక్షలు పోలీసుల బందోబస్తు నడుమ పకడ్బందీగా నిర్వహించారు. 210 మంది విద్యార్థులకు గాను 203 హాజరు కాగా, ఏడుగురు హాజరు కాలేదు. పర్యవేక్షణ అధికారిణి పద్మావతి, డిఓ గిరిప్రసాద్ పర్యవేక్షించారు.

## పల్స్ పోలియో రహిత ర్యాలీకి స్పందన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అక్కన్నగరిపాల్లి గ్రామంలో జాతీయ పల్స్ పోలియో రహిత సమాజంలో భాగముగా, రూరల్ ఆక్షన్ సంస్థ ఆశ వర్కర్ ప్రభుత్వము గంగాధర నెల్లూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రము వారి సౌజన్యంతో అక్కన్నాగారి పల్లి పాటశాల నందు సంస్థ సిబ్బంది,సోనియా, హెడ్మాస్టర్ గంగాధరం,అంగన్వాడీ టీచర్, రనెమ్మ విల్లేజర్స్ ర్యాలీ లోపాల్గొన్నారు.



## స్కౌట్స్ అండ్ గైడ్స్ ర్యాలీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్చార్జి టి రమేష్ బాబు ఆధ్వర్యంలో బాబు అగ్రహారం పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఏపీజే అబ్దుల్ కలాం స్కౌట్ ట్రూప్ స్కౌట్స్, గైడ్ విద్యార్థులు ర్యాలీ చేశారు. పల్స్ పోలియోపై అందరికీ అవగాహన కల్పించడం, ప్రతి ఐదు సంవత్సరాలు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జ్ఞానప్ప తెలిపారు. పోలియో వేసుకోకపోవడం వల్ల అంగవైకల్యం కలుగుతుందనేసి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్, అసిస్టెంట్ గైడ్ కమిషనర్ చింతపూడి పార్వతి స్కౌట్ మాస్టర్ యోగానంద, ధనుష్. తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత విద్యుత్‌కు పీఎం సూర్యఘర్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్ బిజ్లో యోజన పథకం ద్వారా గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చిందిదని ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాల సిఎస్‌సి మేనేజర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ పథకాన్ని ఫిబ్రవరి 15న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకునేందుకు సబ్సిడీ ఇస్తారు. సోలార్ ప్యానెళ్ల ఖర్చులో 40 శాతం వరకు సబ్సిడీ వర్తిస్తుంది అన్నారు. ఈ పథకం ద్వారా ఇళ్లకు ఉచిత విద్యుత్ అందుతుందని, ప్రభుత్వానికి విద్యుత్ ఖర్చులు తగ్గుతాయని, పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతుందని అన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్ల అమరిక ద్వారా నెలకు 300 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, వినియోగదారుడు విద్యుత్ వినియో గించుకోగా మిగిలిన విద్యుత్ను గ్రిడ్కు అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ పథకం ద్వారా ఉచిత విద్యుత్ తో పాటు మిగులు విద్యుతవల్ల అదనపు ఆదాయం పొంద వచ్చని తెలిపారు. సొంత భవనం కలిగిన ఎవరైనా పీఎం సూర్యఘర్ పథకంలో ముందుగా సిఎస్‌సి సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకో దలచిన వారు తమ ఇంటి మీద పై స్లాబ్ భాగం ఫోటో తీసి, ప్రస్తుతం ఉన్న విద్యుత్ బిల్లుతో సిఎస్‌సి కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.



# 30 పోలీస్ యాక్టు అమలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్న ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరని కుప్పం డిఎస్‌పి శ్రీనాథ్ స్పష్టం చేశారు. పోలీసులు అనుమతి లేకుండా ఎవరైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తప్పవంటూ ఆయన హెచ్చరించారు. కుప్పంలో ఆయన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుప్పం పోలీస్ సబ్ డివిజన్ పరిదిలో మార్చ్ 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీస్ 30 యాక్ట్ అమలు చేస్తున్నట్లు డీఎస్పీ శ్రీనాథ్ శనివారం పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి అనుమతి తీసుకోకుండా సమావేశాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీనాథ్ హెచ్చరించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన శనివారం గానుగచింత, మోటుమల్లెల, పెద్దమల్లెల గ్రామ సచివాలయాల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ అందజేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు తెలియజేయాలన్నారు. మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించుకొని ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, వైఎస్సార్సీపీ గృహ సారధుల కన్వీనర్ కరీముల్లా, సర్పంచ్ లు ప్రసాద్ నాయుడు, జీవలత తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** విద్యార్థినీ, విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని బొమ్మయ్యగారి పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.హైమావతి తెలిపారు. ఈ వార్షికోత్సవ సభకు ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు బాగా చదివి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని, విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని పరీక్షలు బాగా రాయాలన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆఫీజుల్లా, కృష్ణ రెడ్డెప్ప, రమేష్, నారాయణ, సుధాకర్, కళ్యాణి, స్వర్ణలత, జాఫర్ బాషా, ప్రకాష్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం కోర్టులో శనివారం చిత్తూరు జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి కరుణ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. మార్చ్ 16 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేశామని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కుప్పం కోర్టులో గత జాతీయ లోక్ అదాలత్ లో 175 కేసులను రాజీ చేశామని స్పష్టం చేశారు.

## నేడు పల్స్ పోలియో



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పల్స్ పోలియో కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 7.00 గం నిర్వహించడం జరుగుతుంది .కావున ప్రతి ఒక్కరు తప్పకుండా మీ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు చేయించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ ఒక ప్రకటనలో తెల్పారు.

# ఊహకందని వ్యూహం... అదే.. జనసేనాని రాజకీయ మంత్రం

- ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాల కోసమే జనసేనాని చారిత్రక నిర్ణయం
- పవన్ కళ్యాణ్ నిర్ణయాలను ప్రశ్నించే అర్హత ఎవరికీ లేదు
- ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జనసేనాని పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించే అర్హత ఎవరికీ లేదని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఆయన చారిత్రక నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఊహకందని వ్యూహాలతో సరికొత్త రాజకీయ మంత్రాన్ని వచ్చే ఎన్నికల్లో ప్రయోగించబోతున్నారన్నారు. కానీ కొంత మంది వ్యక్తులు, నాయకులు జనసేనాని నిర్ణయాన్ని తప్పు బట్టడం బాధాకరమన్నారు. ఆయన తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. పార్టీ పెట్టి సొంత డబ్బుతో ఎన్నో కార్యక్రమాలు చేసిన మంచి వ్యక్తిత్వం ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పట్టించుకోని వారంతా ఇప్పుడు అవాకులు చెవాకులు పేలితే వారికి సరైన బుద్ధి చెబుతామన్నారు. రబ్బరు చెప్పులు వేసుకున్న వారిని రాజకీయ నాయకులను చేసిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కుతుందన్నారు. తాడేపల్లిగూడెం సభలో ఓ పక్క అధికారాన్ని అనుభవించిన టిడిపి నేతలు కూర్చుంటే వారితో సమానంగా రబ్బరు చెప్పులు వేసుకున్న నాయకులను పవన్ కళ్యాణ్ వేదికపై కూర్చోబెట్టారన్నారు. పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా నిజమైన జనసైనికుడు తప్పుబట్టరన్నారు. వైసిపి తో రహస్య ఒప్పందం చేసుకొని జనసేనాని రాజకీయ చరిష్మా తగ్గించాలని కొందరు కుట్రలు పన్నుతున్నారన్నారు. అధికారమే కావాలనుకుంటే పవన్ కళ్యాణ్ ఎప్పుడో అధికారంలోకి వచ్చేవారని, కానీ రాష్ట్రం బాగుండాలని, ప్రజలు బాగుండాలని కోరారు. కాబట్టే చారిత్రక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇకపై జనసేనానిపై విమర్శలు చేసే వారు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

# చేతక్ ఎక్స్‌క్లూజివ్ షోరూంను ప్రారంభించిన మేయర్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి రేణిగుంట రోడ్‌లోని శ్రీరామ్ చేతక్ షోరూమ్‌ను తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష చేతుల మీదుగా సరికొత్త ప్రత్యేకమైన ఎలక్ట్రిక్ షోరూమ్ ను ప్రారంభోత్సవం చేశారు. శ్రీరామ్ బజాజ్ మేనేజింగ్ పార్టనర్ శ్రీనివాస



రావు మాట్లాడుతు అదిరిపోయే ఫీచర్లతో బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ చేతక్ ప్రీమియం- 2024 సహా చేతక్ అర్బన్- 2024 వేరియంట్లలో వచ్చింది. చేతక్ అర్బన్ ధర రూ. 1,15,002 కాగా.. చేతక్ ప్రీమియం ధర రూ. 1,35,463 గా ఉంది అని తెలిపారు. హ్యాజిల్నట్, ఇండిగో మెటాలిక్ బ్లూ, బ్రూక్లిన్ బ్లాక్ కలర్స్లో ఈ కొత్త స్కూటర్లు అందుబాటులోకి వచ్చాయి. మరిన్ని అధునాతన ఫీచర్లు జోడించి చేతక్ ప్రీమియం, అర్బన్ 2024 మోడల్ స్కూటర్లు తీసుకొచ్చినట్లు తెలిపారు. శ్రీ రామ్ బజాజ్ మేనేజింగ్ పార్టనర్ సాకేత్ రామ్ మాట్లాడుతు దీంట్లో అమర్చిన 3.2 కిలో వాట్ బ్యాటరీ ఒక్కసారి ఛార్జింగ్తో 127 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని తెలిపింది కంపెనీ. దీంట్లో ఎన్నో అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయి. బజాజ్ కొత్త చేతక్ గరిష్ఠ వేగం గంటకు 73 కిలోమీటర్లు. బ్లూటూత్ సహా యాప్ అనుసంధానిత, నోటిఫికేషన్ అలర్ట్, వివిడ్ డిస్ప్లే, నావిగేషన్ సపోర్ట్, కాల్ మేనేజ్ మెంట్, మ్యూజిక్ కంట్రోల్ వంటి సదుపాయాలు ఈ స్కూటర్లలో ఉన్నాయి.

## గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** కడూరు, మరదవాడ సచివాలయ పరిధిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో గ్రామసభ నిర్వహించారు. వ్యవసాయ అధికారి సుహార్ లత మాట్లాడుతూ మండలంలో రబీ 2023-24 సీజన్లో 2801 మంది రైతులకు 9185.0 ఎకరాలలో పంటల సాగు,ఈ-క్రాప్ పూర్తి చేశారు. మండలంలోని గ్రామాల్లో అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ నెల 3 వ తేదీ వరకు ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీకి ప్రదర్శిస్తారని, గ్రామ సభలు కూడా నిర్వహిస్తారన్నారు. ఈ గ్రామసభలలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ముసాయిదా జాబితాలో వున్న రైతుల క్రాప్ నమోదు అన్ని వివరాలను సమగ్రంగా చదివి వినిపిస్తారన్నారు. రైతులు, రైతు భరోసా కేంద్రంలో సామాజిక తనిఖీకి ప్రదర్శించే ముసాయిదా జాబితాను పరిశీలించి, అభ్యంతరాలు ఏమైనా ఉన్నట్లైతే సవరణకు రైతు భరోసా కేంద్రంలో వున్న వి.ఏ.ఏ/వి.హెచ్.ఏ/వి.ఎస్.ఏ.లను సంప్రదించి అభ్యంతరాలు రాతపూర్వకంగా తెలపాలన్నారు. ఈ-క్రాప్ రబీ 2023-24 సీజన్ సవరణకు ఇది ఆఖరి అవకాశం. తుది జాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులు, చేర్పులు చేయరని తెలిపారు.



## సమగ్ర శిక్ష అధికారులు మండల పర్యటన



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** సమగ్ర శిక్షా రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ అధికారి అబ్దుల్ ఘని చిత్తూరు జిల్లా సమగ్ర శిక్షాఐ.ఐ.ఈ కో ఆర్డినేటర్ ప్రభాకర్ వర్మ సహిత విద్యకు సంబందించి ఇంటివద్దనే విద్యలో భాగంగా పట్టణంలో షారుఖ్ తల్లిదండ్రులను కలవడం జరిగింది. ఈ సందర్భముగా ఏయే సౌకర్యాలు కల్పిస్తున్నారో తెలియజేశారు.తదుపరి మండల విద్యాశాఖ కార్యాలయం ను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 కేశవరెడ్డి, ఎం.ఈ.ఓ 2 తిరుమలమ్మ ఐ.ఈ రీసోర్స్ పర్సన్స్ గంగాధర్,రామ్మోహన్ పాల్గొన్నారు.

## రాజనాల మహత్యం-పోయిన కమ్మలు దొరికాయి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్యప్రమాణాలకు నిలయమైన రాజవాలబండ ఆంజనేయస్వామి మహత్యం తో పుంగనూరు మండలం,పాళెంపల్లి గ్రామపంచాయతీ వేపమానుపల్లి కి చెందిన రెడ్డెప్ప కుమారుడు శంకరప్ప ఇంట్లో దొంగిలించబడిన 15 గ్రాముల బంగారు కమ్మలు రాజనాల బండ పై ప్రమాణం చేయడం తో స్వామివారి సన్నిధిలో బయట పడ్డాయి.ఏదైనా వస్తువులు పోతే ఇక్కడ ప్రమాణకాలు చేయడం ఆనవాయితీ.ఇక్కడ ప్రమాణం చేయడానికి వచ్చి అపద్దపు ప్రమాణం చేయడం వలన ఎందరో ఎన్నో ఇబ్బందులు పడ్డారని స్థల పురాణం చెబుతుంది.

## ఆర్థిక సహాయం అందజేత

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం కుప్పం మండలం, మిట్టపల్లి పంచాయతీ, మిట్టపల్లి గ్రామంలో మునుస్వామి అకాల మరణం చెందినారు. మట్టి ఖర్చులకు గాను 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం తెలుగు దేశం పార్టీ నాయకులు అందజేసారు.ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్చార్జి లీలా వెంకటేష్, ఎ.వి రవి, చలపతి, ఎక్స్ ఎంపిటిసి ఇస్మాయిల్, హైదరవల్లి, మంజునాథ్, షబ్బీర్, ఇమ్రాన్, చంద్రప్ప, కనకరాజు, హుస్సేన్‌షాప్, జైపాల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# రాజకీయ లబ్ధి కోసమే వివేక హత్య

## - వివేకా హత్య కేసులో జగన్ పాత్రపై విచారణ చేపట్టాలి - టీడీపీ నేత నరసింహ యాదవ్ డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** తన రాజకీయ భవిష్యత్తుకు అడ్డు తగులుతున్నాడనే మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డిని, జగన్ రెడ్డి అండ్ కోనే హత్య చేశారని, వివేక హత్య కేసులో జగన్ పాత్రలపై సిబిఐ ద్వారా విచారణ చేపట్టాలని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం టిడిపి పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ అయన రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య చేశారని, గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారుఅని జగన్ రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారో చెప్పాలన్నారు. సీబీఐ ద్వార విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారని, మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్ ను ఎందుకు వెనక్కి తీసుకున్నారు. బాబాయిని చంపిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. వివేకా ఎలా చనిపోయారో జగన్ కి తెలుసు, మరి దాన్ని ఎందుకు దాచాలనుకుంటున్నారో చెప్పాలన్నారు. జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయింది.? తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారు. హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పారు. నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారు. కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయడానికి వస్తే వైసిపి నేతలే ఉద్రిక్తత వాతావరణం సృష్టించి, తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలన్నారు.జగన్ ఇప్పటికైనా ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి వివేకానందరెడ్డిని చంపిన నిజం ఒప్పుకోవాలి, ఇప్పటికైనా వైసీపీ శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్ కు కనీస అర్హత కూడా లేదు. తన సొంత ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్నఅక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారన్నారు. విలువలు, విశ్వసనీయత, మాట తప్పను.. మడమ తిప్పను లాంటి డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలన్నారు. వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి, చెడుకు అర్థం లేకుండా పోతుంది. పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదు హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం హత్యా రాజకీయాలకు అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధంవంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి... అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం సునీత చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందఅని చెప్పారు. వివేకానంద రెడ్డిని క్రూరంగా గొడ్డలితో నరికి చంపిన నరహంతకులకు శిక్ష పడకపోతే రేపు పౌరుని మాన, ప్రాణాలకు కూడా రక్షణ ఉండదన్నారు. కావున సునీతమ్మన్యాయపోరాటానికి 5 కోట్లమంది పార్టీలకు అతీతంగా ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మాన, ధన ప్రాణాలకు రక్షణ ఉండాలంటే కచ్చితంగా సునీతమ్మ చెప్పినట్లుగా జగన్ రెడ్డిని ఓడించాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య, మేనేజర్ గిరి, పురుషోత్తం, నవీన్ పాల్గొన్నారు.

# నేడు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించండి

- నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు
- పట్టా రిజిస్ట్రేషన్ పెండింగ్ అంశాలు
- రానున్న మంగళవారంలోపు తప్పక పూర్తి కావాలి
- ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ
- ఈకేవైసీ సత్వరమే పూర్తి కావాలి - కలెక్టర్ జి.లక్ష్మీ శ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** మార్చి3 వ తేదీన 0–5 సంవత్సరం లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని, నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం కింద ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పెండింగ్ ఉన్న వాటిని రానున్న మంగళవారం లోపు తప్పక పూర్తి చేయాలనీ, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఈ – కేవైసీ సత్వరమే పూర్తి కావాలనీ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మునిసిపల్ కమీషనర్లు ఎంపిడిఓ లు, తహసిల్దార్లతో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమం, నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ తదితర అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3 న జాతీయ ఇమ్యునైజేశన్ దినం పురస్కరించుకొని 0–5 సం. ల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, ఉదయం 6 నుండే బూత్ స్థాయిలో పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభం కావాలని, 0–5 సంవత్సరం లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని, పిల్లలకు పోలియో చుక్కలు వేయించు కొనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పోలియో చుక్కలు వేసుకోకుండ మిగిలిన పిల్లలకు 4,5 తేదీలలో ఇంటింటికి వెళ్లి వేయాల్సి ఉంటుంది అని అన్నారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు విధిగా ఈ పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా పోలియో లేని సమాజ స్థాపనే లక్ష్యమనీ అన్నారు. జిల్లా మొత్తం మీద 1902 బూత్ కేంద్రాల ద్వారా 2,53, 282 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఇందులో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్లు వంటి ట్రాన్సిట్ ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలు, పట్టణ మురికి వాడలు, భవన నిర్మాణ ప్రాంతాలు, ఇటుక బట్టీలు వంటి ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తున్నామని, 83 మొబైల్ టీమ్ ల ద్వారా వల్నరబుల్ గ్రూప్ పిల్లలను కవర్ చేయడం జరుగుతుందనన్నారు. వీటిని అన్నింటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా నోడల్ అధికారి, వ్యాధినిరోధక టీకాల అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. మునిసిపల్ కమిషనర్లు, మండల ఎంపిడిఓ లు, తహశీల్దార్లు వైద్య సిబ్బంది మహిళా శిశు సంక్షేమ శాఖ తదితర శాఖలు సమన్వయం



తో అందరూ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి సక్రమంగా అమలు అయ్యేలా చూడాలి అని ఆదేశించారు.అలాగే నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం కింద ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పెండింగ్ వాటిని రానున్న మంగళవారం లోపు తప్పక పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలనీ, ఈ – కేవైసీ సత్వరమే పూర్తి కావాలనీ, ఆరోగ్యశ్రీ యాప్ ను ప్రతి ఒకరి మొబైల్ లో డౌన్లోడ్ చేయించాలని, ఇందులో సచివాలయం సిబ్బంది, వాలంటీర్ వ్యవస్థ యాక్టివ్ గా పనితీరు ఉండాలని సూచించారు. ఎర్రవారిపాలెం, చిన్న గొట్టిగల్లు మండలాల్లో జగనన్న పాల వెల్లువ కార్యక్రమం కింద పెండింగ్ లో ఉన్న మిల్క్ కూలింగ్ సెంటర్లను పూర్తి స్థాయిలో సత్వరమే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రీనివాస రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.శ్రీహరి, డి పి ఎం ఓ శ్రీనివాసరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజ శేఖర్ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయం అధికారిని సుశీల దేవి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య ఓట్లు మెజారిటీతో చంద్రబాబును గెలిపించుకొంటాం

## - వడ్డెర సాధికార సమితి కమిటీ ఏర్పాటు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం వడ్డేర సాదికారసమితి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డెర సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వడ్డే వెంకట్ ఆదేశానుసారం, జిల్లా అధ్యక్షులు తిమ్మరాజపలి వెంకటేష్ సూచన మేరకు కుప్పం నియోజకవర్గ అద్యక్షులు మహదేవన్ అద్యక్షన కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షులుగా చీగలపల్లి సుబ్రమని, గుడుపల్లి మండల అద్యక్షులుగా కంచిబందారలపల్లి బేటప్ప, శాంతిపురం మండల అధ్యక్షులుగా వెదురుగుట్లపల్లె చంగప్ప,రామకుప్పం మండల అధ్యక్షులుగా తిమ్మసముద్రం సుబ్రమణి ని నియమించామన్నారు. అనంతరం కుప్పం నియోజకవర్గం వడ్డెర అధ్యక్షులు మహదేవన్ మాట్లాడుతూ రాబోయె ఎన్నికలో చంద్రబాబు కోసం వడ్డెర కులం అందరినీ ఏకతాటపైకీ తీసుకోని వచ్చి టీడిపి పార్టీ గెలుపు దిశగా వెళ్తామని లక్ష ఓట్ల మెజారిటీతో సాధించాలని ఆ విధంగా విజయం కోసం కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలు, రవి, భానుమూర్తి, రోహిత్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## - నగర మేయర్ అముద

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్** పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం ను నిర్మిద్దామని చిత్తూరు నగర మేయర్ అముద పేర్కొన్నారు. శనివారం జిల్లా ప్రధాన ఆస్పత్రి నుండి గాంధీ సర్కిల్ వరకు జరిగే పల్స్ పోలియో ర్యాలీని నగర మేయర్, డిఎం అండ్‌హెచ్‌ఓ డా. ప్రభావతితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 0–5 సం.ల పిల్లలందరికీ పోలియో వ్యాక్సినేషన్ చేయించాలని కోరారు. పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండడానికి ఈ వ్యాక్సినేషన్ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పోలియో రహిత సమాజం ను ఏర్పాటు చేయడంలో తోడ్పడాలన్నారు. డిఎంఅండ్‌హెచ్ ఓ మాట్లాడుతూ ఈ నెల 3వ తేది ఆదివారం పల్స్ పోలియో కేంద్రాలలో పల్స్ పోలియో చుక్కలు వేస్తారని, అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సం.ల వయసు మధ్యగల ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించ లేని వారి పిల్లలకు ఈ నెల 4, 5 తేదీల్లో ఇళ్ల వద్దకు వెళ్ళి పోలియో చుక్కలు వేస్తారన్నారు. జిల్లా మొత్తం 142 రూట్స్ లో 1415 బూత్‌లను గుర్తించి 2,09,971 మంది పిల్లలకి వ్యాక్సిన్ వేస్తారన్నారు. పిల్లలందరికీ ఒకే సారి వ్యాక్సిన్ వేయించడం ద్వారా వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పోలియో వ్యాధి బారిన పడకుండా ఉంటారన్నారు. గత 10 సం.ల నుండి మన దేశంలో పోలియో కేసులు నమోదు కాలేదని, భవిష్యత్తులో పోలియో బారిన పడకుండా పిల్లలను రక్షించడానికి వ్యాక్సినేషన్ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, విద్యా శాఖ, మెప్మా, వంటి సంబంధిత శాఖల వారు సమన్వయంతో ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. డిఐఓ డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని సంబంధిత శాఖలు సమన్వయం చేసుకొని విజయవంతం చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ లోకేష్, డాక్టర్ శిరీష, డాక్టర్ అనిల్, శ్రీనివాసులు, జార్జ్, గుణ శేఖర్, జయరాముడు, రవి, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న నగర మేయర్ అముద, డీఎంహెచ్వో ప్రభావతి

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

### ఘన వ్యర్థాల నిర్వహణపై

# పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ : ఎంహెచ్వో డా. లోకేష్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** సరైన శిక్షణ పొందడం ద్వారా ఘనవ్యర్థాల నిర్వహణను పక్కాగా, సులభంగా చేయవచ్చని ఎంహెచ్వో డా. లోకేష్ చెప్పారు. నగర కమిషనర్ డా. జె అరుణ ఆదేశాల మేరకు.. పారిశుద్ధ్య కార్మికులకు ఘన వ్యర్థాల నిర్వహణ తడి, పొడి వ్యర్థాల పై శనివారం నగర పాలక కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక ప్రజారోగ్య అధికారి మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనల ప్రకారం ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలోనే వ్యర్థాలను పూర్తిస్థాయిలో సెగ్రిగేషన్ చేయడం ద్వారా వ్యర్థాల నిర్వహణను సులభంగా చేపట్టవచ్చని వివరించారు. ఘణ వ్యర్థాల నిర్వహణపై రిసోర్స్ పర్సన్ మస్తానయ్య పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ ఇచ్చారు. వ్యర్థాలు ఎలా ఉత్పత్తి అవుతాయి, వ్యర్థాలు ఎన్ని రకాలు, వాటిని ఎందుకు వేరు చేయాలి. గృహ స్థాయిలోనే ఎందుకు వేరు చేయాలి వివిధ రకాల వ్యర్థాలను వేర్వేరుగా ఎలా సేకరించాలి, తరలింపు, ప్రాసెసింగ్ అంశాలపై క్షుణ్ణంగా దృశ్యమాధ్యమాల ద్వారా అవగాహన కల్పించారు. వ్యర్థాలను వేరు చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలు, వేరు చేయకపోవడం వల్ల కలిగే నష్టాలు, అనర్ధాలను సవివరంగా వివరించారు. అనంతరం వ్యర్థాల రకాలు, వాటిని వేరు చేయడంపై ప్రత్యక్షంగా చూపించి కార్మికులతో చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహ, పర్యావరణ పారిశుద్ధ్య కార్యదర్శులు , మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలి

### టీడీపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్ ఆరోపణ

(తిరుపతి ప్రతినిధి, మేజర్ న్యూస్) : వివేకా హత్య కేసులో సీఎం జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరపాలని టీడీపి తిరు పతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్ ఆరోపిం చారు. పార్లమెంట్ నియోజక వర్గం కార్యాలయంలో శని వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు.రాజకీయ లబ్ధికోసమే వైఎస్ వివేకానంద రెడ్డిని జ గన్ ముఠానే హతమార్చిందని ఆరోపించారు. గొడ్డలి పోటు తోనే బాబాయి చనిపోయారు అని జగన్ రెడ్డి అంత కచ్చిత ంగా ఎలా చెప్పారు, సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీ తమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారు, మొదట సీబీఐ విచారణ కోరిన జగన్ రెడ్డి తరువాత వద్దు అనడం వెనుక ఉన్న కారణాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్‌ను ఎందుకు వెనక్కి తీసుకున్నారు,బాబాయిని చం పిన అబ్బాయిని జగన్ రెడ్డి రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటన్నారు .వివేకా ఎలా చనిపోయారో, దాన్ని ఎందుకు దాచాలనుకుం టున్నారు?,జగన్ రెడ్డి సీఎం కాగానే కేసు విచారణలో పురోగతి ఎందుకు ఆగిపోయింది అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ అడ్డుపడ్డారని,హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పారు అన్నారు. అసలు కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలే అని, స్వయానా తన సోదరి వైఎస్ సునీత రెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా వైసీపీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని, ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్ కు కనీస అర్హత కూడా లేదన్నారు. ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్నఅక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారు అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.విలువలు, విశ్వసనీయత, మాట తప్పను,మడమ తిప్పను లాంటి సోది డైలాగులు చెప్పడం ఇకనైనా వైసీపీ నాయకులు ఆపాలన్నారు.వివేకాను చంపిన వారిని వదిలిపెడితే మంచికి, చెడుకు అర్థం లేకుండా పోతుందన్నారు. ఇది పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధం కాదని, కేవలం హంతకులకు, రాష్ట్ర ప్రజలకు మధ్య యుద్ధం,హత్యా రాజకీయాలకు,అభివృద్ధి రాజకీయాలకు మధ్య యుద్ధం, వంచన, మోసం, కుట్రలు, కుతంత్రాలు చేసే పార్టీకి,అభివృద్ధి, సంక్షేమం చేసే పార్టీలకు మధ్య యుద్ధం అన్నారు. సునీతమ్మ చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య, మేనేజర్ గిరి, యువత నాయకులు పురుషోత్తం, నవీన్ తదితరులు పాల్గొన్నారు

### పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై

# పల్లెల్లో విస్తృత ప్రచారం



**సత్యవేడు, మేజర్ న్యూస్...** తిరుపతి జిల్లా సత్యవేడు మండ లంలో మార్చి 3వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై పల్లెల్లో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇందుకు సంబంధించి దాసు కుప్పం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ ప్రచార వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీ ఆదివారం( రేపు) పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుం దన్నారు.దాసుకుప్పం పిహెచ్సి పరిధిలో 4079 మంది పిల్లలకు సంబంధిత ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారన్నారు.దీనికిగాను 23 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మూడు రూట్లలో 92 మంది సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. జీరో నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేయడానికి వారి తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవా లన్నారు.మార్చి 4వ తేదీన పోలియో చుక్కలు వేసుకొని పిల్లలను గుర్తించి ఇండ్ల వద్ద పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవ ంతం చేయడానికి అందరూ సహకరించాలన్నారు ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం, ఫార్మసిస్ట్ భార్గవి పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం

**సత్యవేడు, మేజర్ న్యూస్.** సత్యవేడులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు,తమిళం,హిందీ, సంస్కృతం పరీక్షలు జరిగాయి . పరీక్షల చీఫ్, ప్రిన్సిపాల్ జగన్మోహనాచారి, డిపార్ట్మెంట్ అధికారి జాకీర్ హుస్సేన్ పర్యవేక్షణలో ఇంటర్ పరీక్షలు కొనసాగాయి . కాగా 305 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా,295 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్టు అధికారులు పేర్కొన్నారు. మిగిలిన 10 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.పరీక్ష కేంద్రాన్ని ఎస్ఐ వీరాంజనేయులు తనిఖీ చేశారు. ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వివరించారు.



# నగిరి అభ్యర్థి మార్పుతోనే విజయం వైసిపి తథ్యం

### ప్రారంభించిన భవనాలను మంత్రి రోజా ఎలా ప్రారంభిస్తారు..? మురళీధర్ రెడ్డి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...** నగిరి నియోజకవర్గంలో మంత్రి రోజాపై వైసిపి నాయకులు, ప్రజలలో వ్యతిరేకత ఉందని, నగిరి నియోజక వర్గంలో అభ్యర్థి మార్పుతో వైసిపి విజయం తధమని ఆ దిశగా పార్టీ అధిష్టానం అడుగులు వేయాలని వడమాల పేట జిల్లా పరిషత్ సభ్యులు మురలీధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 25న అప్పలాయగుంట సచివాలయం, పత్తిపుత్తూరులో పాలసీతలీకరణ కేంద్రం, రైతు భరోసా కేంద్రాలను జిల్లా పరిషత్ సభ్యుడి హెూదాలో నేను ప్రారంభిస్తే మళ్లీ అదే భవనాలను నేడు మంత్రి రోజా ప్రారంభించారని వడమాల పేట జడ్పిటిసి సభ్యుడు మురళీధర్ రెడ్డి తెలిపారు. 25న భవనాలను ప్రారంభిస్తే, 27వ తేదీ పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రారంభించిన భవనాల శిలాఫలకాలను ఎత్తుకెళ్లిపోయారని ఇదివరకే మీడియా ముందు నా ఆవేదనను తెలుపుకున్నారన్నారు. ఏ ప్రజాప్రతినిధికి ఇంతటి ఘోర అవమానం జరగకూడదు అని అధికారులపై ప్రైవేటు కేసు వేస్తున్నారని స్పష్టం చేశారు. కాగా అప్పలాయగుంటలో ఆ గ్రామ ప్రజలు ఎవరు మంత్రి రోజా కార్యక్రమానికి రాకపోవడంతో అక్కడ రద్దు చేసుకొని, పత్తిపుత్తూరులో పాలసీతలీఖరణ కేంద్రాన్ని సచివాలయ సిబ్బంది, స్వల్ప గ్రామ ప్రజలతో మంత్రి రోజా ప్రారంభించారన్నారు. టిడిపి నుండి వైసీపీకి వలస వచ్చిన వారు రోజాను ఓడించడానికి మళ్లీ రోజాకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారని, వీరే పరోక్షంగా భాను ప్రకాష్ ని గెలిపించడానికి వేసిన ఎత్తుగడగా చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా అధికారులను మంత్రి రోజా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇటీవల వడమాలపేటలో తుడా నిధులు 50 లక్షలతో సిసి డ్రైన్లు నిర్మించడానికి చేసిన భూమి పూజలో ఏ అధికారంతో రోజా అన్న రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జడ్పిటిసి సభ్యుడుగా హెూదా కలిగిన తాను ప్రారంభించిన భవనాల శిలాఫలకాలను ఎత్తుకెళ్లిపోయారని, రాంప్రసాద్ రెడ్డి ఏ ప్రజా ప్రతినిధి హెూదా కలిగిన వ్యక్తో ప్రజలకు చెప్పాలని మంత్రి రోజాను డిమాండ్ చేశారు. నగిరి నియోజవర్గ పరిధిలోని ఐదు మండలాల ప్రజలు మంత్రి రోజా అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని, వైసీపీకి కట్టుబడి ఉన్న తమను మంత్రి రోజా వేధిస్తున్నారని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో భాస్కర్ రెడ్డి, పరంధామ యాదవ్, వాసుదేవరెడ్డి, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# చెరివి పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ



**సత్యవేడు, మేజర్ న్యూస్.** సత్యవేడు మండలం చెరివి పంచాయతీ పరిధిలో వివిధ పద్దుల కింద మంజూరు నిధుల విషయంపై పలు అవకతవకలు, ఎర్యాదులు రావడంతో అధికార యంత్రాగం విచారణకు ఆదేశించింది.శనివారం చెరివిలో ఏకంగా ఇద్దరు డివిల్పిఓలు విచారణ కొనసాగించారు. సుదీర్ఘంగా సాగిన విచారణలో చివరకు పంచాయతీ నిధులు, చేపట్టిన పనులు ఇతర వివరాలు తెలిపే రికా ర్డులు కూడా లేవని గుర్తించడంతో పంచాయతీ వా సులు విస్మయానికి గురయ్యారు. ఇదే పంచాయతీకి చెందిన డాక్టర్ విజయ్ కుమార్ సమాచార హ క్కు చట్టం కింద నిధుల వివరాలు, చేపట్టిన పనులు వివరాలు పై సమాచారం కోరడం జరిగింది. పం చాయతీలో భారీగా అక్రమాలు జరిగాయని గుర్తించి విచారించాలని ఆయన అధికార యంత్రా ంగాన్ని కోరడం జరిగింది .పంచాయతీ పరిధిలో 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు 16 లక్షలు, ఇండస్ట్రీ పన్ను కింద 20 లక్షలు, గడపగడపకు కింద పది లక్షలు, మొత్తం సుమారు 45 లక్షల రూపాయల వరకు నిధులు వచ్చాయని, ఏ ఏ పను లు చేశారు, వాటి వివరాలు, రికార్డులు చూపి ంచాలని విజయ్ కుమార్ పట్టు పట్టడం జరిగింది. శనివారం జరిగిన విచారణలో అధికా రులు ము క్కున వేలు వేసుకోవాల్సిన పరిస్థితి తయారయింది. ఇప్పుడున్న పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ రికార్డులు లేవని, తాను కొత్తగా పంచాయతీ బాధ్యతలు స్వీక రించానని అధికారుల వద్ద చెప్పినట్లు సమాచారం. ఆడిటుకు రికార్డులు ఇచ్చామని, గడువు ఇస్తే .. అన్ని చూపిస్తామని చెప్పినట్లు సమాచారం.మొత్తం మీద స్థానిక డాక్టర్ విజయ్ కుమార్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. తమ పంచాయతీలో భారీగా నిధులు దుర్విని యో గం అయిందని నెత్తి నోరు మొత్తుకు న్నా... జిల్లా స్థాయి అధికారులు కూడా మొద్దు నిద్రలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమాలపై ఫిర్యాదు లు, విచారణలో అవకతవకలు గుర్తించిన చర్యలు తీసుకోకపోవడం అన్యాయమైన విషయమని చెరివి పంచాయతీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత సర్పంచ్ రత్నమ్మ, మాజీ సర్ప ం చులు జతకట్టి ఈ అక్రమాలకు తెరతీసారని చెరు వు పంచాయతీ వాసులు గగ్గోలు పెడుతున్నారు. ఈ విచారణలో సులూరుపేట, గూడూరు డి ఎల్ పి ఓ లు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభావంతులకు ఏపీఎస్ ఆర్టీసీ ఇతర రాష్ట్రాల బస్సు ప్రయాణంలో 50 శాతం రాయితీ

- ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దిలహరి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఏపీఎస్ఆర్టీసీ బస్సు ప్రయాణంలో ఇతర రా ష్ట్రాల ప్రయాణంలో దివ్యాంగులకు 50 శాతం రాయితీ  సౌకర్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసి యున్నారని ఆంధ్రప్రదేశ్ ఆర్టిసి వైస్ చైర్మన్ మిద్దెల హరి ఒక ప్రకటనలో తెలిపారు, మాట్లాడుతూ రాష్ట్రాల ప్రయాణంలో వికలాంగులకు 50 శాతం రాయితీ వెంటనే అమలు అయ్యే విధముగా అన్ని డిపో మేనేజర్లకు సర్కులర్ రూపంలో సమాచారం అందించి కచ్చితంగా అమలు అయ్యే విధముగా తగిన సూచనలు ఇవ్వాలని జిల్లా ప్రజా రవాణా శాఖఅధికారి తిరుపతి జిల్లా ఇతర జిల్లాలు ఆర్.ఎం, మేనేజర్లకు లకు  లేఖ ద్వారా పంపినట్టు తెలిపారు.

## తొలగించిన క్షురకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**టిటిడి చైర్మన్ ఆదేశాలను అధికారుల లెక్కచేయరా..? : రాధాదేవి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** టిటిడి కళ్యాణ కట్టలో తొలగించిన క్షురకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి, లేక పోతే రాష్ట్రంలోని అన్ని కళ్యాణ కళ్యాణకట్టలో నాయి బ్రాహ్మణులు కత్తి డౌన్ చేపడుతామని టీటీడీ మహిళ క్షురకుల సంఘం అధ్యక్షురాలు రాధాదేవి టీటీడీనీ హెచ్చరించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆమె మాట్లాడారు. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇచ్చిన హామీ మెరుపు కళ్యాణ కట్టలో తొలగించిన తొమ్మిది మందిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. టిటిడి ఉద్యోగులకు కల్పిస్తున్న అని వెసులుబాట్లు, సదుపాయాలు కళ్యాణ కట్టలో పనిచేస్తున్న కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తొలగించిన వారిని న్యాయస్థానం విధుల్లోకి తీసుకోవాలని తీర్పు ఇచ్చిన టిటిడి లెక్క చేయకపోవడం బాధాకరమన్నారు. తొలగించిన తొమ్మిది మందిని పదో తేదీ లోపల వీధిలోకి అనుమతించకపోతే ఈనెల 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని  నాయి బ్రాహ్మణ కుల సంఘాలు, రాజకీయ పార్టీల మద్దతుతో  పెద్ద ఎత్తున టిటిడి పరిపాలన భవనం ముందు ధర్నా చేస్తామన్నారు. దసలవారీగా పోరాటం ఉదృతం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. తొలగించిన కార్మికులు విధుల్లో తీసుకునేంత వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. సిఐటియు నేత కందరపు మురళి పై టిటిడి బోర్డు సభ్యుడు యానాదయ్య చేసిన ఆరోపణలకు క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు తప్పదని హెచ్చరించారు.




## ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండలంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని చిత్తూరు డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది పాత కేసులలో ఉన్న నేరస్థులను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. అలాగే మండలంలో మద్యం అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాత నేరస్థులను బైండోవర్ చేయాలని కోరారు. చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి గ్రామాలపై నిఘా పెంచాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కృష్ణయ్య, పోలీసు సిబ్బంది, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధికి మొదటి ఓటు టీడీపీకే వేయాలి



నూతన ఓటర్ల సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ హెలెన్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మొదటి ఓటు టీడీపీకి వేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ కోరారు. శనివారం స్థానిక టిడిపి కార్యాల యంలో మాజీ ఎమ్మెల్యే హేమలత అధ్యక్షతన ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమంపై నూతనంగా ఓటు నమోదు చేయించుకున్న యువతీ యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉంటుందన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ విడిపోయిన సందర్భంలోనూ అధికారం చేపట్టిన చంద్రబాబు రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేశారన్నది అందరికీ తెలిసిందే అన్నారు. అయితే గడచిన నాలుగున్నర సంత్సరకాలంగా రాష్ట్రం అన్ని రంగాల్లోనూ పాతాళానికి తొక్కబడిందన్నారు. అభివృద్ధికి నోచుకోకపోగా అంబేద్కర్ రాజ్యాంగం సైతం సక్రమంగా అమలు కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇసుక, సహజవనరులు విచ్చలవిడిగా దోపిడీ జరుగుతున్నట్టు ఆమె ఆరోపించారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికలు కీలకమన్నారు. మద్యం డబ్బుకు ప్రలోపపడి అమూల్యమైన ఓటును అమ్ముకుంటే రాష్ట్రం అన్ని విధాల నష్టపోతుందన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబు నాయుడుకు ఓటు వేసి విచ్ఛిన్నకర శక్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతీ యువకులపై ఉందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు అధికారం చేపట్టగానే 25 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. దీంతోపాటు స్వయం ఉపాధి అవకాశాలు కూడా విస్తరించడం జరుగుతుందన్నారు. ఈ లోపు చదువుకున్న నిరుద్యోగ యువకులకు నెలకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు చెల్లిస్తామన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల న్నారు. అయితే ఒక్క ఛాన్స్ ఇవ్వండంటూ ప్రజలు ఓటు వేసిన పాపానికి ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధిలో 25 ఏళ్ల పాటు వెనక్కి వెళ్ళింది అన్నారు. మరో సారి ఛాన్స్ ఇస్తే శ్రీ లంక అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. దీనిపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు కృష్ణయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాల్సి ఉందన్నారు. కేంద్రం మెడలోంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ నేడు ఏమైందన్నారు. దసలవారీగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం చివరకు అది నెరవేర్చలేక పోయిందన్నారు. డీఎస్సీ కూడా దగాడీఎస్సీగా మారినట్టు ఆయన ఎద్దేవా చేశారు. తదనంతరం ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం సంబంధించిన గోడపత్రికలను టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ టిడిపి నేతలు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు యువత తిరుపతి పార్లమెంటు స్పోక్ పర్సన్ తులసి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పృధ్విరాజ్, టిడిపి నాయకులు శివకుమార్ నాయుడు, గోవింద చౌదరి, సంతోష్ కుమార్, సాదు, హరినాయుడు, లీలా కుమార్, మల్లికార్జున్నాయుడు, మహిళా అధ్యక్షులు లత, మంజుల తదితరులు పాల్గొన్నారు.